# ద్రావిడ విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరం

**తేది: 03.03.2017**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగంచే శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వర్శిటీలోని హెల్త్ సెంటర్ నూతన భవనంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, వర్శిటీ ప్రథమ మహిళ ఆచార్య దేవకి, కుప్పం కడా స్పెషల్ ఆఫీసర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో వర్శిటీ పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు 53 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... సమకాలీన పరిస్థితులను బట్టి చూస్తే అన్ని దానాల కంటే రక్తదానం, అవయవ దానం ప్రధానమైనవని తెలిపారు. కడా ఎస్వో శ్యామ్ పప్రాద్ మాట్లాడుతూ... యువత రక్తదాన కార్యక్రమాలకు ముందుకు రావాలని సూచిస్తూ, ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన వెంటనే స్వచ్ఛందంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలో విద్యార్థినీ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏరియా ఆస్పత్రి సూరింటెండెంట్ డా.భక్తవత్సలం, డాక్టర్లు క్రాంతి, శ్యామ్ ప్రసాద్, ఎస్.ఎన్.ఎస్ ఆఫీసర్లు డా.వి.గోపాల్, వి.కలైయరసి, డా.కేశవమూర్తి, డా.జయలలిత, ఆచార్య వరదరాజులు నాయుడు, ఆచార్య ఎస్.పెంచలయ్య, ఆచార్య కరీముల్లా, డా.కిషోర్, డా.కిరణ్ కుమార్, డా.సత్యవాణి, డా.సజ్జల రాజేశ్వర్‌రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




